



కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
మంగళవారం 26, మార్చి 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# హోలీ వేడుకలు

లోపలి పేజీలో..







## బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావుకు
# బీజేపీ పెద్దల అండ..

- కిషన్ రెడ్డి, విద్యాసాగర్ రావు అభినందనలు





**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఖమ్మం అభ్యర్థిగా ప్రకటించిన తాండ్ర వినోద్ రావు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిని సోమవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి వినోద్ రావుని అభినందించి శుభాకాంక్షలు తెలియజేసారు. దేశ వ్యాప్తంగా మోడీ ప్రభంజనం ఉందనీ, ఖమ్మంలో ఘన విజయంతో అయనను మరింత మిగతా 2లో..

# పెళ్ళికొడుకు అయిన రామయ్య

- పర్ణశాల ఆలయంలో డోలోత్సవం, వసంతోత్సవం

2 లో





## అడ్డగోలుగా ఇరిగేషన్ శాఖ
# అనుమతులు

- మట్టిని తోలేందుకు అనుమతులు ఒకచోట -తోలకాలు మరొక చోట
- పట్టించుకోని అధికారులు.
- పొలంలో మట్టి అమ్ముతారు.. చెరువులో మట్టి నింపుతారు..
- ఇది పక్కా కమర్షియల్
- దీని వెనక అండ ఎవరు?

5 లో..

## చింతకాని మండలంలో
# పెద్దపులి కలకలం

- చివరకు హైనాగా గుర్తించిన ఫారెస్ట్ అధికారులు

5 లో

## బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావుకు

# బీజేపీ పెద్దల అండ..

(మొదటిపేజీ తరువాయి..)

బలోపేతం చేయాలని కిషన్ రెడ్డి అన్నారు. నడ్డా, కిషన్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణాలో బీజేపీ ఎవరూ ఊహించని ఫలితాలు సాధిస్తుందని దృఢంగా నమ్ముతున్నట్లు వినోద్ రావు తెలిపారు. ప్రజలకు విస్తృత సేవ చేసేలా తనకు ఎన్నికల్లో పాల్గొనే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ గవర్నర్ సీ హెచ్ విద్యాసాగర్ రావుని కూడా వినోద్ రావు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ప్రజాసేవలో నిమగ్నమైన వినోద్ రావు ఖమ్మం బరిలో ఘన విజయం సాధిస్తారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

**వినోద్ రావు విజయం కోసం కృషి చేస్తాం: బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా**

పార్టీ అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించిన వినోద్ రావు ఘన విజయం కోసం యావత్ బీజేపీ యంత్రాంగం శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా



సత్యనారాయణ గారు అన్నారు. "తెల్ల కాగితం లాంటి స్వచ్ఛమైన వ్యక్తిత్వం గల వినోద్ రావు గారిని అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల ఆనందంగా ఉంది. వారి విజయం కోసం అందరం కలిసికట్టుగా కృషి చేస్తాం. ఆయన ఖమ్మంలో విజయం సాధిస్తారన్న నమ్మకం మాకుంది," అని ఆయన పార్టీ కార్యాలయంలో హోలీ సంబరాల్లో పాల్గొన్న సందర్భంగా చెప్పారు.

# పెళ్ళికొడుకు అయిన రామయ్య

- **పర్ణశాల ఆలయంలో దోలోత్సవం, వసంతోత్సవం**

**కెరటం న్యూస్ మార్చి 25 దుమ్ముగూడెం :** ఏప్రిల్ 17వ తేదీన సీతారాముల కళ్యాణ మహోత్సవం జరగనుండగా సోమవారం పర్ణశాల సీతారామచంద్రస్వామి ఆలయంలో రామయ్యను పెళ్ళికొడుకుని చేశారు పాల్గొన్న పౌర్ణమి సందర్భంగా దోలోత్సవం వసంతోత్సవ కార్యక్రమం నిర్వహించారు స్వామివారికి విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనం లక్ష్మీ పూజ నిర్వహించారు, దీంతో సీతారాముల



కళ్యాణ మహోత్సవ పనులు లాంఛనంగా ప్రారంభమయ్యాయి ముత్తయిదుగుల పసుపు కొట్టే కార్యక్రమం, తలంబ్రాలు కలిపే కార్యక్రమం, నిర్వహించిన అనంతరం మూలవర్లకు ఉత్సవమూర్తులకు వసంతోత్సవం సంప్రోక్షణ జరిపారు, అనంతరం సీతారామచంద్ర స్వామి వారిని పెళ్లి కొడుకు చేశారు సాయంత్రం స్వామి వారికి 6 గంటలకు తిరువారాదన రాత్రి ఏడు గంటలకు స్వామివారిని తిరువీధి సేవ కార్యక్రమం నిర్వహించిన అనంతరం విశేష ప్రసాద నివేదన చేసి భక్తులకు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శేషం కిరణ్కుమార్ ఆచార్యులు, అమరవాది వెంకట్రామన్ భార్గవాచార్యులు, ఆలయ అధికారులు సూపర్నెంట్ కిషోర్ , ఫెస్టివల్ ఇన్చార్జ్ అనిల్ , ఆలయ ఇన్చార్జి ప్రసాద్ , ఆలయ సిబ్బంది గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## కాటురం యూత్ ఫెస్టివల్ క్రికెట్ చాంపియన్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎంపీపీ రేసు లక్ష్మి



**కెరటం న్యూస్ మార్చి 25 దుమ్ముగూడెం:** దుమ్ముగూడెం. మండలపరిధిలో చిన్ననల్లబల్లి గ్రామపంచాయితి జిన్నెలగూడెం గ్రామంలో న కాటురం యూత్ ఫెస్టివల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాలుగు మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను దుమ్ముగూడెం ఎంపీపీ. రేసు లక్ష్మీ బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అన్నె సత్యనారాయణ మూర్తితో కలిసి సోమవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అన్న సత్యనారాయణమూర్తి బ్యాటింగ్ చేసి ఆటను ప్రారంభించారు ఈసందర్భంగా అన్నె సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ టోర్నమేట్ లు యువత దేహదారుఢ్యాన్నీ పెంపొందించే విధంగా ఉంటాయి అని ఈ టోర్నమెంట్లు గ్రామస్థాయి లో ఉన్న యూత ఈ టోర్నమెంట్లు సద్వినియోగం చేసుకొని అందరూ ఐక్యతభావంతో స్నేహపూర్వక మైన పోటీని కొనసాగించి గెలుపు ఓటములను హుందాగా స్వీకరించాలని అన్నారు టోర్నమెంట్ ను విజయవంతంగా కొనసాగే విధంగా మేనేజ్మెంట్ అన్ని జాగ్రత్తలు పాటిస్తూ కొనసాగించాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపధ్యక్షులు తునికి కామేష్.పార్టీ ప్రచారకమిటి అధ్యక్షులు దామెర్ల శ్రీనివాసరావు. టోర్నమెంట్ నిర్వాహక కమిటీ సభ్యులు రాజేష్.సాయి.నాగయ్య.రాజ్ కుమార్.పాపారావు. రామారావు.కామయ్య. గ్రామపెద్దలు పాల్గొన్నారు

## ఎస్సీ అభ్యర్థులకు సదవకాశం..

- **3 నెలల ప్రత్యేక ఫౌండేషన్ కోర్సు**
- **పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం**



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఎస్సీ స్టడీ సర్కిల్, ఖమ్మం జిల్లా కేంద్రంలో 3 నెలల ఫౌండేషన్ కోర్సు, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలతో పాటు, గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష కోసం 100 మంది ఎస్సీ నిరుద్యోగ అభ్యర్థులకు 9 జూన్ 2024న రెసిడెన్షియల్ విధానంలో 3 నెలల పాటు అంటే 26.03.20.24 నుండి 26.06.20.24 వరకు నిర్వహించనున్నారు. ఆహారం మరియు వసతితో జిల్లా కలెక్టర్ వీ పీ గౌతమ్, డిప్యూటీ డైరెక్టర్ ( సెక్రటరీ ఆఫ్ స్టడీ సర్కిల్) కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కోచింగ్ అవకాశం కేవలం నిరుద్యోగ ఎస్సీ యువకులకు మాత్రమే. తల్లిదండ్రుల ఆదాయం ఏడాదికి మూడు లక్షలకు మించకూడదని, ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలని, గతంలో ఐదు నెలల ఫౌండేషన్ కోర్సు చదివిన వారు అర్హులని. పైన పేర్కొన్న విద్యార్హతలు కలిగిన ఎస్సీ విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు రెండు ఫోటోగ్రాఫ్లు మరియు ఒక సెట్ జిరాక్స్ కాపీలతో రాపార్థనగర్ టీఎస్టీఓస్ కాలనీ, రోడ్ నెం. 9న ఖమ్మంలోని టీఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్లో జరిగే కౌన్సెలింగ్‌కు హాజరుకావచ్చు. దరఖాస్తుదారుల మెరిట్ ప్రకారం ఖాళీ సీట్లు భర్తీ చేయబడతాయి. ఇతర సమాచారం కోసం 9848494290కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవాలని డిప్యూటీ డైరెక్టర్, టీఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్ సెక్రటరీ కస్తాల సత్యనారాయణ తెలిపారు.

# సున్నం బట్టిలో వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**కెరటం న్యూస్ మార్చి 25 దుమ్ముగూడెం:** మండల పరిధి సున్నం బట్టి గ్రామంలో వెలసిన శ్రీ ఆదిశేషవతార శ్రీ వెంకటేశ్వర ఆలయంలో స్వామివారి కళ్యాణం వైభవంగా కన్నుల పండుగగా జరిగింది ఆలయ అర్చకులు జిలకర వీరయ్య ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి కళ్యాణ జరిపించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఉదయం 3 గంటలకు స్వామివారికి సుప్రభాత సేవ 4,30 నిమిషాలకు స్వామివారికి పంచామృతాబి షేకం జరిపారు 8,30 నిమిషాలకు అంకురార్పణము విశ్వక్సేనా పూజ జరిపి స్వామివారికి ఎదుర్కోలు మహోత్సవం జరిపారు మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారికి కళ్యాణం నిర్వహించారు అనంతరం దాతలు ఇచ్చిన విరాళాలతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి సాయంత్రం 6 గంటలకు స్వామివార్లకు ఊరేగింపు జరిపారు ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో గ్రామస్తులు కొండ కృష్ణ బాబు, పిన్నింటి స్వాతి, అర్జున్, నాగరాజు, ప్రభాకర్, శివరావు, నరేష్, కుమారస్వామి, భక్తులు తదితరులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు.

# సమాజంలో ఆదివాసీల అస్తిత్వం

ఈ దేశ మూలవాసులే ఆదివాసీలు అనే నానుడి ప్రాచీన కాలం నుండి నేటితరం వరకు వినిపిస్తున్న పదం. కానీ నేడు ఆ పదం కుట్రపూరిత ప్రభుత్వ విధానాల వలన అంతరించే దశకు చేరుతుంది అనడంలో అతిశయోక్తి లేదు. ఆదివాసీల నాగరిత వేద పురాణాలల్లో పేర్కొన్న అతి పురాతనమైనదిగా చెప్పబడుతుంది. ఆదివాసీల మనుగడ పచ్చని దట్టమైన అరణ్యవనంలోని నది పరీవాహక ప్రాంతాలకు అనుకోని స్థిర నివాసాలు ఏర్పరుచుకొని, బాహ్య సమాజంతో ఎటువంటి సంభందం లేకుండా జీవించే విలాసవంతమైన స్వేచ్ఛ జీవితం వారిది. బయటి సమాజంతో పోలిస్తే భౌగోళికంగా వారి యొక్క సంస్కృతి – సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు,పండుగలు, వివాహ వేడుకలు చాలా వేరుగా ఉంటాయి. ప్రకృతితో మమేకమై గుడి గోపురం లేని ప్రకృతి ఆరాధికులు. ప్రాచీన కాలం నుండి కేవలం ప్రకృతిని ప్రేమిస్తూ పంచభూతాలనే తమ దైవలుగా భవిస్తూ, ఎటువంటి ఆకారం లేని రాయి, చెట్టు, పుట్టలను దైవ స్వరూపాలుగ కొలిచే ప్రక్రియ తరతరాలుగా ఆనవాయితీగా వస్తున్న ఆచారం వారిది. వారికంటూ ప్రత్యేక భాష, యాస,కట్టుబాట్లు ఉన్నప్పటికి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం విస్తృస్తున్న తరుణంలో భయటి సమాజనికి అధర్శప్రాయంగా ఉన్న ఆదివాసీల జీవన గమనం నేడు అంతరించే దశకు చేరి, హిందు భావజాలం వైపు మళ్లింది. సామాజికంగా, ఆర్థికంగా మారుతున్న కాలానుగుణంగా వారి యొక్క సాంస్కృతి సంప్రదాయాలతో పాటు ఆహారపు



అలవాట్లు కూడా క్రమక్రమంగా తగ్గిపోతున్నాయి. అదే కాకుండా తమ అమాయకత్వంతో ఇతర మతాల సంప్రదాయ పద్దతులకు ఎక్కువగా ఆకర్షితులవుతూ ఆదివాసీల జీవన విధానాన్ని విస్మరించే స్థాయికి చేరువవయ్యారు అనడంలో చెప్పకనేచెప్పవచ్చు.

ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని ఒక ప్రక్క ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో భాహుళర్థక ప్రాజెక్టులు, టైగర్ జోన్ ల పేరుతో నిర్వాసితులను చేసి, రాష్ట్ర, జిల్లా,మండలాల విభజన పేరుతో ఎక్కడిక్కడ ప్రాంతాలుగా విభజించి వారి ఐక్యతను దెబ్బతీయడమే కాకుండా మరో పక్క వలసవాదాన్ని ప్రత్సహిస్తూ విచ్చలవిడిగా తమ అనుకూల గిరిజనేతర పార్టీల బినామీలను ఏర్పాటు చేసి, ఆధిపత్యం చెలయిస్తూ, అనునిత్యం తమ కభంధ హస్తలతో ఆదివాసీల మధ్య తగాధలను సృష్టించి వర్గాలుగా విభజించారు. తద్వారా అక్రమ వలసలు,కేసులు, బినామీ వ్యవస్థ, వడ్డీ వ్యాపారం, ఖనిజ సంపద దోపిడి, ఆస్తులు పరాయీకరణ వంటి దాష్టీకాలు జరుగుతున్నా ప్రభుత్వ యంత్రాంగం తూతుమంత్రంగా ఏమిపట్టనట్లుగా వ్యవహరిస్తూ గిరిజన ప్రాంతంలో ఆదివాసీలు స్వేచ్ఛగా బ్రతికే పరిస్థితి లేదు. సమృద్ధిగా ఉన్నఖనిజ సంపదను, వనరులను కాంట్రాకుల చేతుల్లో పెట్టి స్థానిక గిరిజనులకి అందాల్సిన ఆదాయాన్ని పరులపాలు చేస్తున్నాయి. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జతరగా పిలవబడుచున్న వన దేవతలు సమ్మక్క సారలమ్మ జాతర పరాయీకరణ అయి హైందవ పూజా విధానానికి అతి చేరువలో ఉంది. ఆదివాసీల కోసం బ్రిటిష్ ప్రభుత్వం కూడా పరిపాలన నిమిత్తం ప్రత్యేక చట్టాలను, హక్కులను రూపొందించాయి. భారత స్వతంత్ర్యం అనంతరం భారత రాజ్యాంగంలో అధికరణ 244 ప్రకారం 5వ షెడ్యూల్డ్ ను ఏర్పాటు చేసి రాజ్యాంగం లో మరో



రాజ్యాంగంగా పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంత వడ్డీ వ్యాపారం నిషేధిత నిభంధనలు -1960, పీసా చట్టం-1996, భూ బలాయింపు నిరోధక సవరణ చట్టం-1970 మరియు ఆర్ఓఎఫ్ఆర్-2006 వంటి అనేక చట్టాలు అమలులో ఉన్నాయి. ఆ షెడ్యూల్డ్ ప్రాంతాలను పరిపాలించుటకు ఏజెంట్ గా ఐఏఎస్ అధికారులను నియమించుట వలన వాటినే ఏజెన్సీ గ్రామాలుగా పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతాలకు ప్రత్యేక అధికారాలు, చట్టాలు, హక్కులు మరియు పరిపాలనకై సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) లను ఏర్పాటు చేయడం జరిగింది.

ఏజెన్సీ ప్రాంతాలలో రాజకీయ పార్టీలు చొచ్చుకొని సమాజంలో తమ ఉనికిని చాటుటకు ఆదివాసీలను కేవలం ఓటు బ్యాంక్ గానే చూస్తున్నాయి తప్ప వారి అభివృద్ధిని పట్టించుకునే దాఖలాలు లేవు. భారత దేశానికి స్వతంత్రం వచ్చి 7 దశాబ్దాలు దాటినప్పటికి ఇప్పటికీ సరైన రోడ్లు, నీటి సదుపాయం లేని గ్రామాలు గ్రామాలు ఎన్నో ఉన్నాయి. ఇప్పటికీ మారుమూల ప్రాంతంలో సరైన విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక విలవిలలాడుతున్నారు. అభివృద్ధి చెందుతున్న సమాజంలో ఏజెన్సీ ప్రాంతంలో సుస్థిరమైన సుపరిపాలన మరియు తమ అస్థిత్వాన్నికాపాడా లంటే గిరిజన యువత ఉన్నత విద్యవంతులై తమ చట్టాలను, హక్కులను గుర్తెరిగి అమలు చేయించాలి. భావితరల వారికి తమ హక్కులను తెలియ జేస్తూ అభివృద్ధి పథంలో ముందడుగు వేయాలి. సమాజంలో వారి ఉనికి, అస్థిత్వాన్ని కాపాడే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలి.



ఎస్. లలిత
పరిశోధన విద్యార్థి
శ్రీ పొట్టి శ్రీరాములు
తెలుగు
విశ్వవిద్యాలయం,
బాచుపల్లి,హైదరాబాద్.

## గోపాలపురం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం

- **బొడ్రాయి జీవ ధ్వజస్తంభ విగ్రహాల ఊరేగింపు..**

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో సోమవారం శీతల పరమేశ్వరి నాభిశిల (బొడ్రాయి) ముత్యాలమ్మ తల్లి ఆంజనేయ స్వామి శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి జీవధ్వజ స్తంభ ప్రతిష్టాప మహోత్సవం దేవస్థానం కమిటీ గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం వేద పండితుల మంత్రోత్సరణలతో విగ్రహాల ఊరేగింపు శోభాయాత్రకు మహిళలు కోలాట నృత్యాలు చేశారు అనంతరం పూజ అగ్ని ప్రతిష్ట హోమాములు ఘనంగా నిర్వహించారు, ఈనెల25 సోమవారం నుండి నుండి 27 బుధవారం వరకు గ్రామంలో పూజా కార్యక్రమాలు హోమాలు బ్రహ్మశ్రీ వేద పండితులు చల్లా శ్రీరామ శాస్త్రి ఆధ్వర్యంలో రుత్వికులు వేద మంత్రోచ్ఛారణల మధ్య నాభిశిల (బొడ్రాయి) ప్రతిష్ట గ్రామంలోని ఆంజనేయ స్వామి తిరుపతమ్మ ముత్యాలమ్మ ఆలయాలలో జీవధ్వజ ప్రతిష్టాపన మహోత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా విఘ్నేశ్వర పూజ గ్రామ బలిహరణ జలాధివాసం నీటి అభిషేకం మహిళలచే సామూహిక కుంకుమార్చన ధాన్యాధివాసం



పుష్పాదివాసం శయ్యాధి వాసం కార్యక్రమాలు నిర్వహించబడతాయని బుధవారం ఉదయం వివిధ దేవత ఆలయాలలో జీవద్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమాలతో పాటు పూర్ణాహుతి ప్రతిష్టాపన కార్యక్రమాలు గోపాలపురం దేవస్థానం కమిటీ గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నామని గ్రామంలోని వివిధ ఆలయాలలో పూర్వకల ఉట్టిపడేలా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న జీవ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవానికి కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొనాలని గోపాలపురం గ్రామస్తులు కోరారు..

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా హోలీ సంబరాలు



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణ నాయక్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలునాయక్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. రంగులు చల్లుకొని స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్ కోన ధని కుమార్ మాట్లాడుతూ... కొత్త ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో రాష్ట్రంలో అనుసరిస్తున్న ప్రజా పాలనలో అటు సంక్షేమం, ఇటు అభివృద్ధి ఫలాలు అందరి కుటుంబాల్లో సప్త వర్ణ రంగుల శోభను నింపుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మున్సిపాలిటీ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరరావు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పారుపల్లి విజయ్ కుమార్, దేవి శెట్టి రంగారావు, తన్నీరు రామకృష్ణ, డివిజన్ కమిటీ అధ్యక్షులు బొల్లెద్దు రాజేంద్ర, కోట నాగరాజు, ఆది మూలం శ్రీనివాసరావు, అక్కినపల్లి నాగేశ్వరరావు, కోన నరసింహారావు, బాణావతి తేజ, దూదేకుల జానీ మొదలగు వారు పాల్గొన్నారు.

# కొత్తగూడెం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా హోలీ వేడుకలు





**కొత్తగూడెం, కెరటం న్యూస్ ప్రతినిధి:** జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈ వేడుకల్లో పాల్గొన్నారు.ముందుగా జిల్లా పోలీస్ అధికారులంతా కలిసి ఎస్పీ క్యాంప్ కార్యాలయానికి వెళ్లి హోలీ వేడుకలకు ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారిని ఆహ్వానించారు.అక్కడ అధికారులు,సిబ్బంది రంగులు జల్లుకుంటూ సందడి చేశారు.అనంతరం ఎస్పీ గారితో కలిసి అధికారులంతా




హేమచంద్రాపురం నందు గల పోలీస్ హెడ్ క్వార్టర్స్ నకు చేసుకుని పోలీస్ బ్యాండ్ చప్పుళ్లకు నృత్యాలు చేశారు.జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది హెడ్ క్వార్టర్స్ నందు ఆనందోత్సవాల మధ్య కేరింతలతో హోలీ వేడుకలను జరుపుకు న్నారు. ఈ ఉత్సవాల్లో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్,ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను మరియు సీఐలు,ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మదిరలో లోవోల్టేజ్ సమస్య

- **పట్టణ వాసుల ఇబ్బందులు**







**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:**మదిర మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ బ్యాక్ రాజీవ్ నగర్‌లో నిన్న సాయంత్రం నుండి ఈరోజు వరకు, కరెంటు, లో వోల్టేజ్ హై వోల్టేజ్ వస్తున్న విద్యుత్ శాఖ వారు పట్టించుకోకపోవడం వలన రాజీవ్ నగర్ నివాసంలో ఉన్నటువంటి ఇళ్లల్లో ఫ్రిజ్లు టీవీలు ఫ్యాన్లు కాలిపోయినాయి ఈ విషయాన్ని వెంటనే విద్యుత్ అధికారులకు తెలియ పరిచిన పట్టించుకోకపోవడం వల్ల ప్రజలు భయాందోళన చెందుతున్నారు కావున వెంటనే తగు చర్యలు తీసుకొని మరమ్మత్తులు చేపట్టవలసిందిగా రాజీవ్ నగర్ వాసులు విద్యుత్ శాఖ వారికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## స్విమ్మర్స్ అసోసియేషన్ హోలీ సంబరాలు





**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర పట్టణం లోని స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారెడ్డి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో రంగుల కేళి హోలీ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ హరివిల్లును నేలకు దించే కలర్ ఫుల్ పండుగ హోలీ అని ఈ రంగుల పండుగలో మీ కలలు సాకారం చేసుకోవాలని చాలా ఆనందంతో ఇంద్రధనుస్సులోని రంగుల్లా నీ జీవితం వెలిగిపోవాలని కులమతాలకు అతీతంగా మన స్విమర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందిస్తున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అన్నారు. మనం నిర్వహించే కార్యక్రమాలు చురుగ్గా పాల్గొని కార్యక్రమాల విజయం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో పల్లపోతు ప్రసాదరావు, ఆదూరి అబ్రహం, గండూరి రాంబాబు, చల్లా సత్యనారాయణ, జింకల కోటేశ్వరరావు, హనుమ, వేముల నవీన్ కుమార్, బజాజ్ సాంబిరెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, ఊట్కూరి భాస్కరరావు, రంగిశెట్టి శ్రీనివాసరావు, తూమురి రాజా, పున్నయ్య, ప్రసాద్‌రావు, సతీష్, నవీన్ (టీచర్), కంచిపోగు ఆదాం, దారా సుధాకర్, ఇన్ స్టైల్ రాము, వట్టే సైదులు, sk సుకూర్, మేడ గోపీనాథ్,పావులూరి వెంకటేశ్వర రావు, వెంకటకృష్ణ, చెరుకూరు శ్రీను, కొమ్మినేని సురేందర్, మాచర్ల శ్రీను, కేవీఆర్ హనీఫ్, గొల్లపల్లి శ్రీను, వంగవీటి రాజు శేఖర్, కడెం వెంకటేశ్వరరావు, చింతల అప్పారావు, సముద్రాల ఉపేందర్, శ్యామ్, బిజ్జాల రమేష్, అంకమరావు, మేకల ఉపేందర్, కొత్తూరు నరసింహారావు, కొత్తూరు రమేష్,సర్వాన్, రాంభూపాల్ రెడ్డి, బందారు నాగరాజు, భాగ్య, శ్రీనివాసరావు, కైలా సురేష్ , సిహెచ్ మూర్తి, శ్రీను, శేఖర్ రెడ్డి ,జింకల రాజేశ్వరి, సుభద్ర, బిజ్జాల పద్మ, తనూజ, చెర్రీ, కౌశిక్, ఇంకా జూనియర్స్ స్విమ్మర్స్ తదితరులు ఈ పాల్గొని విజయవంతం చేశారు.

## ఘనంగా హోలీ సంబరాలు





**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్:** ఖమ్మం నగరంలో పెద్దతండ కె.బి.ఆర్ నగర్ నందు సేవాలాల్ సేన క్రికెట్ కమిటీ ఉపాధ్యక్షులు గుగులోత్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు.. హోలీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సేవాలాల్ సేన రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాణోతు కిషన్ నాయక్ హాజరైనారు అనంతరం వారు మాట్లాడుతూ గిరిజన బంజారా సంస్కృతి సాంప్రదాయాలకు, ఆచార వ్యవహారాలకు అనుగుణంగా సోదర భావంతో మనసులోని కామక్రోధ వాచ్చల్యాలను అగ్నిలో ఆహుతి చేసి స్వచ్ఛమైన పవిత్ర మనసుతో హరివిల్లులను రంగులతో జీవితకాలం స్నేహ భావంతో ఇతరుల పట్ల అనురాగంతో కలిసి మెలిసి జీవించడమే హోలీ యొక్క పవిత్ర అర్థమని తెలిపారు.. నేటి నాగరిక సమాజపు ముసుగులో ఒకరినొకరు మోసం చేసుకుంటూ హోళిని అవహేళన చేస్తూ కోడిగుడ్లు కొడుతూ కుళ్ళిపోయిన టమాటాలు ఒకరినొకరు నెట్టుకుంటూ డ్రైనేజీలోకి పడేసి ప్రాణాపాయ స్థితిని కల్పిస్తూ హోలీ ఆటనే బయంగా ఇంట్లోనుండి బయటకు వస్తే ప్రమాదమని భావించే పరిస్థితిని కలిగిస్తున్నరన్నారు.. ఈకార్యక్రమంలో సేవాలాల్ సేన నాయకులు దారావత్ రాంమూర్తి నాయక్, దేవేందర్ నాయక్, పాలేరు ఇంచార్జ్ గుగులోత్ నెహ్రూనాయక్, మంగ్యా నాయక్, లక్షణ్, సురేష్, తిర్మల్ రావు, రాములు,శ్రీను, గణేష్,సాయి, తదితరులు పాల్గొన్నారు..

## అడ్డగోలుగా ఇరిగేషన్ శాఖ
# అనుమతులు

- మట్టిని తోలేందుకు అనుమతులు ఒకచోట -తోలకాలు మరొక చోట
- పట్టించుకోని అధికారులు.
- పొలంలో మట్టి అమ్ముతారు.. చెరువులో మట్టి నింపుతారు..
- ఇది పక్కా కమర్షియల్
- దీని వెనక అండ ఎవరు?





**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర మండలంలోని పలు చెరువుల నుండి మట్టిని అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారనే సమాచారం. రైతుల పేరు చెప్పి ఇరిగేషన్ శాఖ నుండి చెరువు మట్టిని తోలేందుకు అనుమతులు ఒకచోటకు తీసుకుంటారు. కానీ మరొక చోట మట్టి నీ తరలింపు నిత్య జరుగుతోంది. ఈతరహాలో రాయపట్నం చెరువు నుండి మట్టినితోలేందుకు అనుమతులు తీసుకొని ఇటుక బట్టీలు మొదలైన వాటికి అమ్మకాలు జరుగుతున్నట్లు పలు ఆరోపణలు ఉన్నాయి. కొంతమంది తమ పొలాల్లోని మట్టిని ఇటుక బట్టీల కోసం అమ్మి. ఇరిగేషన్ నుండి అడ్డగోలు అనుమతులు తీసుకుంటూ చెరువుల్లోని మట్టిని ప్రాంతంలోని నింపుతారు. ఇలా వ్యాపారం చేస్తున్న వారికి అధికారులు అండదండలుగా ఉన్నారని పలు గ్రామాల్లోని ప్రజల ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణ నిజమే అన్నట్లు గత సంవత్సరం వంగవీడు చెరువు నుండి ఇరిగేషన్ను శాఖ నుండి అప్పటి అధికార పార్టీ అండదండలతో పర్మిషన్లు తీసుకుని చెరువులోని మట్టిని తరలించి పొలాల్లో నిలవ ఉంచుకున్న ఆ మట్టి ఇప్పుడు ఇటుకుల తయారీకి ఉపయోగిస్తూ మరో రకం దోపిడీకి అక్రమార్కులు తెర తీశారు. ఇదే తరహాలో ప్రస్తుతం ఇరిగేషన్ నుండి అనుమతులు తీసుకొని మట్టిని నిలవ చేసే అదును చూసి కమర్షియల్ గా అమ్మేందుకు కొందరు అక్రమార్కులు ఎత్తుగడలు వేస్తున్నారు. రైతులకు సామాన్యులకు అందుబాటులో లేని చెరువులోని మట్టిని కొందరి నాయకుల అండదండలతో అడ్డగోలు పర్మిషన్తో వ్యాపారం సాగిస్తున్న వారిపై ఇరిగేషన్, సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావనిస్తున్నాయి. తక్షణమే అధికారులు స్పందించి చర్య తీసుకోవాలని ఆయా ప్రాంత ప్రజల కోరుతున్నారు.

### చింతకాని మండలంలో
## పెద్దపులి కలకలం

- చివరకు హైనాగా గుర్తించిన ఫారెస్ట్ అధికారులు



**చింతకాని, కెరటం న్యూస్:** చింతకాని మండల పరిధిలోని వందనం గ్రామంలో మొక్కజొన్న పొలానికి నీళ్లు కడుతుండగా వింతగా కనిపించిన జంతువుని చూసి పెద్దపులి అని భయపడిన స్థానిక రైతు షేక్ గాలి సాహెబ్ వెంటనే అప్రమత్తమై అటవీశాఖ అధికారులు, చింతకాని పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రైతు చెప్పిన ఆనవాళ్ళ ప్రకారం ఆ జీవి హైనా జాతికి చెందిన నక్కగా గుర్తించిన ఫారెస్ట్ సెక్షన్ అధికారి వేణుమాధవ్...

## ఖమ్మం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో హోలీ వేడుకలు

**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్:** ఖమ్మం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం హోలీ సంబురాలు జరుపుకున్నారు. జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లు ఆటాపాటలతో ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. హోలీ పండుగను జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగ విశిష్టతను ప్రతి ఒక్కరూ తెలుసుకొని, సాంప్రదాయబద్ధంగా, రసాయన రహిత రంగులతో జరుపుకోవాలన్నారు. ప్రతి ఒక్కరి జీవితం ఇంద్రధనుస్సులో ఉండే సప్తవర్ణ శోభితం కావాలని వారు తెలిపారు.



## కొత్తగూడెంజిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు

**కొత్తగూడెం, కెరటం న్యూస్ ప్రతినిధి:** హోలీ పండుగను జిల్లా ప్రజలందరూ ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన హోలీ వేడుకల్లో ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ దంపతులు మరియు పిల్లలతో కలిసి పాల్గొన్నారు . రంగుల పండుగ రావడంతో ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాల్లో మునిగి తేలారు. చిన్న పెద్ద తేడా తెలియకుండా రంగులతో ఆడుకున్నారు.జిల్లా కలెక్టర్, పిఓ దంపతులు పిల్లలతో మరియు సిబ్బందితో సరదాగా నృత్యాలు చేస్తూ రంగుల పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ స్నేహపూర్వక వాతావరణం లో ఆయనకు రంగులు కాకుండా సహజమైన రంగులను వాడి హోలీ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ హోలీ పండుగ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని అన్నారు. జిల్లా ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ హోలీ వేడుకల్లో మహిళా శిశు సంక్షేమ అధికారి విజేత, పరిపాలనాధికారి గన్యా, కలెక్టరేట్ సూపరిండెంట్ రమాదేవి, మరియు కార్యాలయ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



